## 'స్వచ్ఛదనం.. పచ్చదనం' విజయవంతం చేయాలి

- **ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



కదిరేపాడులో రైతులతో వివరాలు తెలుసుకుంటున్న ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్, ఆగస్టు 5: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కదిరేపాడు, శాగాపూర్‌ను సందర్శించి ఎంజీకేఎల్‌ఐ కాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సోమవారం 5రోజులపాటు జరిగే కార్యక్రమంలో అధికారులతోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపిచ్చారు. ప్రతిఒక్కరూ మొక్కను నాటాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎంజీకేఎల్‌ఐ, భీమా కాల్వల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేవిధంగా చర్యలు చేపడతామని తెలిపా రు. కార్యక్రమంలో నాయకులు రామ్మోహన్‌రావు, రవి, వెంకటేశ్ నాయుడు, పుల్లారావు, ఉస్మాన్, బాలరాజు, భాస్కర్‌యాదవ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యం



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

- **కలెక్టర్ సంతోష్**

గద్వాల, ఆగస్టు 5 : ప్రజావాణి దరఖాస్తులకు అధికప్రాధాన్యం ఇచ్చి త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి 28దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో రాంచందర్, అధికారులు పాల్గొన్నారు.

### పెండింగ్ పనులు పూర్తి చేయాలి

అంగన్‌వాడీ భవనాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో అంగన్‌వాడీ భవనాల్లో పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని మండలాల్లో ఎంపిక చేసిన అంగన్‌వాడీ భవనాలకు కలరింగ్ తోపాటు ఆకర్శణీయమైన పెయింటింగ్ పనులను పూర్తిచేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో అధికారులు సుధారాణి, శ్రీధర్, విజయ్‌కుమార్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

### జిల్లా సమాచార పుస్తకావిష్కరణ

సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా సమాచార పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలకు సంబంధించిన గణాంక డేటాను శాస్త్రీయం, క్రమపద్ధతిగా సమీకరించి వార్షిక పురోగతిని ప్రతిబింబిస్తూ అందించినట్లు తెలిపారు.

## ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించొద్దు

- **అదనపు ఎస్పీ గుణశేఖర్**

గద్వాల అర్బన్, ఆగస్టు 5: పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదనపు ఎస్పీ గుణశేఖర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 12ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై ఆరా తీశారు. ఆయా ఫిర్యాదులపై తక్షణమే నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు.



అభిషేకానికి నదీ జలాలను తీసుకవస్తున్న భక్తులు

## వర్షం కోసం పూజలు

ఉండవెల్లి ఆగస్టు 5 : వర్షం కోసం ఉండవెల్లి మండల కేంద్రానికి ప్రజలు 1001బిందెలతో శివుడికి సోమవారం జలాభిషేకం నిర్వహించారు. భక్తులు తెలవారుజమున పుణ్యస్నానాలు ఆచరించి తుంగభద్ర, కృష్ణానదికి వెళ్లి నీటిని తీసుకొచ్చి ఊరేగింపుగా వచ్చి శివలింగానికి జలాభిషేకంతో పాటు పూజలు చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- **రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి**

వనపర్తి,ఆగస్టు 5(నమస్తే తెలంగాణ): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారెడ్డితోపాటు కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అడవులు అభివృద్ధి కావాలంటే ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పేర్కొన్నారు. అంతకుముందు బాలుర పాఠశాల మైదానం నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మైదానంలో మొక్కలు నాటి శ్రమదానం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచి త్ గంగ్వార్, నగేశ్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, జిల్లా అధికారులు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యమవ్వాలి

- **కలెక్టర్ సంతోష్**

గద్వాలటౌన్, ఆగస్టు 5: పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా పెట్టుకుని కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిచారు. ర్యాలీకి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పట్టణ ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. అలాగే పురాతన చొక్కంబావిని పరిశీలించారు. బావి చుట్టూ పిచ్చిమొక్కలను తొలగించి సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశించారు. గోడలకు పెయింటింగ్ వేయించాలని సూచించారు. పట్టణంలో పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, మున్సిపల్ కమిషనర్ దశరథ్, చేనేత జౌళిశాఖ అధికారి గోవిందయ్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### విజయవంతం చేయాలి

- **అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

ఖిల్లాఘణపురం, ఆగస్టు 5: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సోమవారం నుంచి 9వతేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కమాలుద్దిన్‌పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు రోజుల పాటు నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వాములయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతిఇంటి ముందు మొక్కలు నాటేలా అవగాహన కల్పించి మొక్కలు నాటించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం పీహెచ్‌సీని సందర్శించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు ర్యాలీలో పాల్గొని మొక్కలు నాటారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కమాలుద్దీన్‌పూర్‌లో మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



వనపర్తిలో మొక్క నాటి నీరు పోస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి



గద్వాలలో మొక్క నాటి నీరు పోస్తున్న కలెక్టర్ సంతోష్

# ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



అలంపూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



పెబ్బేరులో శ్రమదానం చేస్తున్న అధికారులు

పెద్దమందడి, ఆగస్టు 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీవో సద్గుణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఎం, ఏవో, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అలంపూర్ మండలంలో ..

అలంపూర్, ఆగస్టు 5 : అలంపూర్ పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, కమిషనర్ సరస్వతి ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాలు, వసతి గృహలను సందర్శించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, ఆగస్టు 5 : మండలంలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీలు నిర్వహించి పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో తిరుపతన్న, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### పెబ్బేరులో మండలంలో..

పెబ్బేరు, ఆగస్టు 5: మండలంలో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీతోపాటు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, శ్రమదనాం చేశారు. మండల కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం నుంచి సుభాష్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. గ్రంథాలయం వద్ద శ్రమదానం చేపట్టారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ కరుణశ్రీ, కమిషనర్ ఆదిశేషు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### అమరచింత మండలంలో..

అమరచింత, ఆగస్టు 5: స్థానిక తాసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు మహిళా సంఘాల సభ్యులతోపాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, డీపీవో రమణమూర్తి, మున్సిపల్ స్పెషలాఫీసర్ లక్ష్మప్ప, ఎంపీడీవో శ్రీనివాసులు, కమిషనర్ నూరుల్‌నజీబ్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అయిజ మండలంలో..

అయిజ రూరల్ ,ఆగస్టు 5 : ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంతో గ్రామాల్లో పరిశుభ్రత నెలకొల్పాలని ఎంపీడీవో వెంకటయ్య పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంకాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో లాల్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి రమేశ్, సీనియర్ మేటీ నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎర్రవల్లి చౌరస్తా మండలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 5 : ఎర్రవల్లి చౌరస్తా మండలంలోని వేముల గ్రామంలో సోమవారం ఎంపీడీవో అజహర్ మొహినుద్దీన్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేముల గ్రామంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే మండలపరిధిలో మాజీ సర్పంచ్ రవి, కార్యదర్శి రంగన్న ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు.

### పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత

అయిజ, ఆగస్టు 5 : గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని ఎంపీడీవో వెంకటయ్య కార్యదర్శులకు సూచించారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయిలోని అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రత్యేకా ధికారులు, ర్యాలీలు నిర్వహించారు.

### మల్దకల్ మండలంలో..

మల్దకల్, ఆగస్టు 5: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో పరిశుభ్రతపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయాల్లో గ్రామస్తులతో ప్రత్యేక సమావేశాలను నిర్వహిచి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంపీవో చెన్నయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ధరూర్ మండలంలో..

ధరూరు, ఆగస్టు 5: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సీసీ నవీన్‌కుమార్‌రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు ఖాజాబీ, అంగన్‌వాడీ టీచర్లు వీరమ్మ, వజ్రమ్మ, జయమ్మ, రజియ తదితరులు పాల్గొన్నారు.

### గట్టు మండలంలో..

గట్టు, ఆగస్టు 5: మండలంలోని తుమ్మలపల్లిలో విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు స్వచ్ఛదనం పచ్చనం ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ అవగాహన కల్పించారు.

### ఆత్మకూర్ మండలంలో..

ఆత్మకూరు, ఆగస్టు 5: పట్టణాన్ని స్వచ్ఛత, పచ్చదనంగా ఉంచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రీయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయం నుంచి పాలకవర్గం ప్రతినిధులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గాంధీచౌక్‌లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, స్పెషలాఫీసర్ విజయభాస్కర్, కమిషనర్ నాగరాజు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తకోట మండలంలో..

కొత్తకోట, ఆగస్టు 5: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని అన్నారు. సోమవారం పట్టణం ప్రజలకు స్వచ్ఛదనం.. పచ్చదనంపై అవగాహన కల్పించారు. అలాగే నిర్వేన్, రామకృష్ణాపురం, రాయినిపేట విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. అలాగే బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థినులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్‌బాబు, కృష్ణారెడ్డి, మిషేక్, రామ్మోహన్‌రెడ్డి, నాగన్నసాగర్, రాములుయాదవ్, నరేందర్‌రెడ్డి, హెచ్‌ఎం నిర్మలాదేవి పాల్గొన్నారు.

### పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, ఆగస్టు 5: అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మండల ప్రత్యేకాధికారి ఉమాదేవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులతో ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో రఘురాములు, జీహెచ్‌ఎం నరేందర్ పాల్గొన్నారు.

### రాజోళి మండల కేంద్రంలో..

రాజోళి ,ఆగస్టు 5: మండల కేంద్రం, మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీడీవో ఖాజా ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీ నిర్వహించారు.

### రాజోళి మండల కేంద్రంలో..

రాజోళి ,ఆగస్టు 5: మండల కేంద్రం, మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీడీవో ఖాజా ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీ నిర్వహించారు.

### గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, ఆగస్టు 5: స్వచ్ఛదనం, పచ్చదనంపై మండల కేంద్రంలో సోమవారం ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది మండల ప్రత్యేక అధికారిణి లక్ష్మీభాయి ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో తాసీల్దార్ తిలక్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో శంకర్, ఏపీవో నరేందర్ హెచ్‌ఎం రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల, ఆగస్టు 5: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన పరిసరాలను విద్యార్థులతో కలిసి తాసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస రావు, డాక్టర్ రాజశేఖర్ సోమవారం శుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ పాల్గొన్నారు.

## కాల్వలో జారిపడి మహిళ మృతి

మల్దకల్, ఆగస్టు 5: మండలంలోని పెద్దొడ్డికి చెందిన మహదేవమ్మ (55) కాల్వలో కాలు జారిపడి మృతిచెందిన ఘటన చోటు చేసుకున్నది. గ్రామస్తులు, హెచ్‌ఎం వివరాల మేరకు మహదేవమ్మ సోమవారం గ్రామ సమీపంలోని కాల్వ వద్ద బట్టలు ఉతకడానికి వెళ్లింది. మెట్లు దిగే క్రమంలో కాలు జారి పడి కాల్వలో పడడంతో నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిందన్నారు. కాల్వ గట్టుపై చెప్పులు ఉండడంతో మహిళ పడిపోయిందని గుర్తించామన్నారు. కాల్వకు వచ్చే నీటి వద్ద షెట్టర్‌ను దించడంతో మృతదేహం దొరికిందన్నారు. మృతురాలు గ్రామంలోని పాఠశాలలో వంట ఏజెన్సీ ద్వారా విద్యార్థులకు వంట చేస్తుండేదని హెచ్‌ఎం వెంకటయ్య తెలిపారు. మృతురాలికి భర్త రఘుపతిరెడ్డితో పాటు కుమారుడు, ముగ్గురు కూతుళ్లు ఉన్నట్లు తెలిపారు.

## ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

- **డీఎంహెచ్‌వో సిద్ధప్ప**

గద్వాల అర్బన్, ఆగస్టు 5: గ్రామీణ వైద్యులు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి తప్పా.. స్థాయికి మించి వైద్యం చేయకూడదని డీఎంహెచ్‌వో సిద్ధప్ప పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మాట్లాడుతూ.. ఆదివారం గద్వాల మండలంలోని గోనుపాడులో జ్వరంతో బాధపడుతున్న ఓ యువకుడికి గ్రామీణ వైద్యుడు స్థాయికి మించి వైద్యం అందించాడు. రోగికి జ్వరం తగ్గకపోవడం, రక్తపరీక్షలో కొంత వ్యత్యాసం ఉండడంతో గ్రామీణ వైద్యుడిని యువకుడి కుటుంబ సభ్యులు నిలదీసి, డబ్బులు డిమాండ్ చేస్తున్న ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. ఈ విషయంపై స్పందించిన డీఎంహెచ్‌వో తక్షణమే ఓ ప్రత్యేక అధికారిణితో విచారణ చేయించి పూర్తి వివరాలను సేకరించారు. అనంతరం గ్రామీణ వైద్యుడు అవగాహన, సర్టిఫికెట్‌లు లేకుండా రోగులకు చికిత్స చేయడం నేరమని, గ్రామీణ వైద్యుడిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా క్వాలీఫైడ్ వైద్యులను సంప్రదించాలన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

వనపర్తి టౌన్, ఆగస్టు 5: జిల్లా కేంద్రంలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకున్నది. మండలంలోని చిమనగుంటపల్లికి చెందిన ఉదయ్‌కిరణ్ ఓ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి. విధుల నిమిత్తం వనపర్తిలోని టీచర్స్‌కాలనీలో అద్దెకు ఉంటున్నాడు. రూమ్‌లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఈ విషయం సమీప బంధువులకు తెలువడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతిచెందాడని వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఫిర్యాదులను పరిష్కరించాలి

- **కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి,ఆగస్టు 5(నమస్తే తెలంగాణ): ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ నగేశ్‌తో కలిసి ప్రజల ద్వారా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దరఖాస్తులను క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారిపై ఉందన్నారు. ఎట్టిపరిస్థితుల్లో పెండింగ్‌లో పెట్టవద్దని పేర్కొన్నారు. ప్రజావాణిలో మొత్తం 78ఫిర్యాదులు అందాయని తెలిపారు.

### నూతన ఆవిష్కరణలను చేపట్టాలి

ఇంటింటా ఇన్నోవేటర్‌లో భాగంగా గ్రామ, మండల స్థాయిలో నూతన ఆవిష్కరణలకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఆగస్టు 15ను దృష్టిలో ఉంచుకుని పరేడు మైదానంలో ఎంపికైన ఆవిష్కరణలకు ప్రత్యేక స్టాల్ కేటాయించి అందులో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈనెల 10వతేదీ వరకు వాట్సాప్ 9100678543కు నమోదు చేసుకోవాలన్నారు.



వనపర్తి ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

### పోలీస్ ప్రజావాణికి 9 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, ఆగస్టు 5: జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 9 ఫిర్యాదులు అందాయని అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులతో ఆయన మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం భూతగాదా ఫిర్యాదులే రావడం జరిగిందని చెప్పారు. ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు.

## 'త్వరలో కొత్త పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు'

వనపర్తి టౌన్, ఆగస్టు 5: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కొత్త పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో కృష్ణ, చెన్నరాములు, కిరణ్‌కుమార్, రవి, యాదయ్య, పరశురాం, జనార్దన్, బాబా ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

పెద్దమందడి, ఆగస్టు 5: జూలై 7న జావలిన్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపియ్యారని కళాశాల అసోసియేట్ డీన్ సైదయ్య తెలిపారు. అండర్-20 బాలుర విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో ధనరాజ్ ప్రథమ స్థానం, మహిళల విభాగంలో 400 మీటర్లలో భారతి, బాలుర విభాగంలో 100మీటర్లలో పర్వేజ, మహిళా విభాగంలో 100, 400 మీటర్లలో సంతోష ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన వీరు ఈనెల 7న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఓఎస్‌ఏ రాజశేఖర్, ఓఎం డాక్టర్ షహనాజ్ , ఫిజికల్ డైరెక్టర్ మహేశ్ అభినందించారు.

## బైకు చోరీ కేసులో నిందితుడికి ఆర్నెళ్ల శిక్ష

వనపర్తి టౌన్, ఆగస్టు 5: బైకు చోరీ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు మదనాపురం ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. దంతనూరుకు చెందిన మాసమ్మ ఫిర్యాదు మేరకు టీఎస్32సీ9283 గల హోండా బైక్ మార్చి 6న చోరీకి గురైందని ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. విచారణలో మార్చి 8న దంతనూరు చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా చూసి పారిపోయాడు. అతడిని వెంబడించి పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకోవడంతో ఆత్మకూర్ మొదటి అడిషనల్ కోర్టు పీపీ అరుణోదయ కుమార్ 8మంది సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో అదనపు జడ్జి జానకి ఆర్నెళ్ల జైలుశిక్ష విధించినట్లు చెప్పారు.

## గత ప్రభుత్వ పథకాల అమలు చేయాలి

- **ఎంపీ మల్లు రవికి చేనేత కార్మికుల వినతి**

రాజోళి, ఆగస్టు 5 : గత ప్రభుత్వం చేనేత కార్మికులకు అందజేసిన పథకాలను యథావిధిగా కొనసాగిస్తూ చేనేత కార్మికులను ఆదుకోవాలని రాజోళి మండల చేనేత కార్మికులు వినతిలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవిని కోరారు. సోమవారం కేఎమ్‌ఎస్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో రాజోళి చేనేత శ్రామిక సేవ సమితి సభ్యులు ఎంపీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు నిషాక్, కర్జి షేక్షావలి, కునే ఈశ్వర్, అజీమ్, వాహిద్, లోకేశ్ పాల్గొన్నారు.

## జములమ్మ విగ్రహానికి విరాళం

గద్వాల రూరల్, ఆగస్టు 5: నడిగడ్డ ఇలవేల్పు జమ్ములమ్మ పరశురామస్వామి విగ్రహ ప్రతిష్ఠకు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బాసు హన్మంతునాయుడు రూ.10 వేల విరాళం అందజేశారు. సోమవారం మండలంలోని అనంతపురంలో ఆలయ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బస్వరాజ్, తిరుమలేశ్, చిన్న అమీన్, ఓది నారాయణ, హుస్సేన్, చిన్న శేషన్న, రహీం, కామేశ్ పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన కమిషనర్

గద్వాలటౌన్, ఆగస్టు 5 : గద్వాల మున్సిపల్ నూతన కమిషనర్‌గా దశరథ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కమిషనర్‌కు సూచించారు. కారక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు

మల్దకల్, ఆగస్టు 5: మల్దకల్ ఎంపీడీవోగా ఆంజనేయ రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటిక్యాల మండలం ఎంపీవోగా పనిచేస్తూ మల్దకల్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా కలెక్టర్ నియమించాడు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వడ్డేపల్లి మండలం ఎంపీడీవోగా ప్రమోషన్‌పై వెళ్లాడు.

## విద్యార్థులకు బూట్లు పంపిణీ

అమరచింత, ఆగస్టు 5: పట్టణంలోని డీఎంఆర్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు దేశాయ్ మురళీధర్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్లాక్ అండ్ వైట్ బూట్లను హెచ్‌ఎం కళావతమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు సయ్యద్ కలాంపాషా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, పద్మమ్మ, హరిత, శ్రావణి, శ్రీలత ఉన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో 16 మందికి జరిమానా

అలంపూర్,ఆగస్టు 5 : అలంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపి కేసులో సోమవారం 16మందిని అలంపూర్ కోర్టులో హాజరు పర్చినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. వారిలో నలుగురికి రూ.2వేలు జరిమానా విధించగా ,12మందికి 8రోజులు జైలు శిక్షతో పాటు రూ.2వేలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**
★ I , **ARSHAD MOHAMMED IQBAL ANSARI,** R/o 1-4-130/4/c/6, New Town Arab Galli, Mahabubnagar 509001, hereby affirm in that my name in the passport, L6694527 mentioned as **ARSHAD MOHAMMED IQBAL ANSARI,** now I have changed my name as **ARSHAD ANSARI** S/o **LATE MOHAMMED IQBAL MOHAMMED ISHAQ .**
NT-MBNR

**CHANGE OF NAME**
★ I, **SALMA SULTANA W/o KHAJA AHMMED** R/o 4-6-88, Kissan nagar, Mahabubnagar Town and Dist.T.G. hereby state that recorded in my Husband passport bearing No L5415492 as **SALMA SULTANA.** My actual and correct name as per my aadhar, passport and Pan Card is **SALMA AFROZ W/o KHAJA AHMMED** vide affidavit no.**39AA 048085**, dated **27-06-2024.**
NT-MBNR

**WANTED**
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
**NT-325783-AII**

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**డాక్యుమెంట్ పోయినది**
శ్రీమతి బి.సరళ భర్త బి.నాగరాజు, వయస్సు 36 సం॥లు, నివాసం ఇం.నెం.1-1, నెల్లికొండి గ్రా॥, చిన్నచింతకుంట మం॥, మహబూబ్‌నగర్ జిల్లా, తేది:01-08-2024 రోజు నేను నెల్లికొండి నుండి ఆర్‌టిసి బస్సులో మరికల్‌కు వెళ్ళుతున్నప్పుడు నా బ్యాగ్ మిస్ అయింది. నా యొక్క రిజిస్టర్ డాక్యుమెంట్ నెం. 1227/1994 దీనికి సంబంధించిన డాక్యుమెంట్ పడిపోయినది. దయచేసి ఎవరికైన దొరికినచో నా యొక్క డాక్యుమెంట్ ఇవ్వగలరని కోరుకుంటున్నాను. నా యొక్క ఫోన్ నంబర్‌కు సంప్రదించగలరు.
**7981363663**

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794